# శ్రీ ఆదిశంకరాచార్యులవారి

# వివేకచూడామణి - 3




: వ్యాఖ్యాత :

**"అభినవ వ్యాస", "జ్ఞానప్రపూర్ణ"**

**శ్రీ దేవిశెట్టి చలపతిరావు B.Sc[Ag]**

వ్యవస్థాపకులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం : చిలకలూరిపేట.

**Website : WWW.SRICHALAPATHIRAO.COM**

**Email : care@srichalapathirao.com**

**Contact : +91 80085 39770 / +91 98862 65225**


పూజ్య గురుదేవులు
జ్ఞానప్రపూర్ణ
శ్రీ దేవిశెట్టి చలపతిరావు గారు B.Sc., (Ag)
వ్యవస్థాపకులు : ఆధ్యాత్మిక జ్ఞానపీఠం, చిలకలూరిపేట
Contact : (Mobile) 80085 39770 / (Land Line) 08647 254716
Email : care@srichalapathirao.com
Visit www.srichalapathirao.com to listen Pravachanas

# మావద్ద లభించు గ్రంథములు

1. కర్మసిద్ధాంతం....................................30/-
2. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'భజగోవిందం'..............100/-
3. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'తత్త్వబోధ' ............ 200/-
4. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'ఆత్మబోధ' ..............200/-
5. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం'... 100/-
6. భగవాన్ శ్రీ రమణమహర్షులవారి 'ఉపదేశసారం' ........150/-
7. సదాశివ బ్రహ్మేంద్ర స్వాములవారి 'ఆత్మవిద్యావిలాసం'.. 100/-
8. శ్రీ నారదభక్తి సూత్రములు ............................ 200/-
9. శంకరాచార్యులవారి 'వివేకచూడామణి' (8 గ్రంథముల సెట్) 1200/-
10. ఈశావాస్యోపనిషత్తు ................................ 100/-
11. కేనోపనిషత్తు .......................................100/-
12. కైవల్యోపనిషత్తు .................................. 150/-
13. కఠోపనిషత్తు ...................................... 350/-
14. ముండకోపనిషత్తు .................................. 200/-
15. మాండూక్యోపనిషత్తు ................................ 200/-
16. ముక్తికోపనిషత్తు .................................. 300/-
17. బ్రహ్మసూత్రములు – 1 ............................. 200/-
18. బ్రహ్మసూత్రములు – 2 ............................. 300/-
19. గీతమాలిక ..........................................150/-
20. శ్రీమద్భగవద్గీత (18 గ్రంథముల సెట్) .............. 2000/-

**మొత్తం 44 గ్రంథములు (postal charges) తో కలిపి – 6,950/-**

మావద్ద లభించే అన్ని పుస్తకముల వివరముల కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయిండి :

http://www.srichalapathirao.com/catalog

PAYTM OR GOOGLEPAY us using : 9538858115

OR us Using 9538858115

Pay us through Net Banking :

http://srichalapathirao.com/PDFs/Bank.pdf

మీకు మరేదైనా సందేహం ఉంటే care@srichalapathirao.com కు ఈమెయిల్ పంపగలరు లేదా +91 80085 39770 OR +91 95388 58115 నంబర్ కు ఫోన్ చేయగలరు.

అన్ని పుస్తకములను లేదా కొన్ని పుస్తకములను లేదా గురుముఖతా ప్రవచనములను (వీడియో ప్రవచనముల కొరకు) శ్రవణం చేయుటకు DVD, External Hard Disk లేదా Audio CD, Pen Drive కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయిండి :

http://www.srichalapathirao.com/catalog

# వివేకచూడామణి - 3

## VI అధ్యాసను అంతం చేసే విధానం

(1) అధ్యాస అంటే నేను దేహమును - లేదా క్షేత్రమును అనే నిశ్చిత భావనయే - అంటే దేహతాదాత్మ్యమే - అధ్యాస.

(2) నేను అని అనగానే - అనుకోగానే మనదృష్టి పథంలో ఉండేది - ఈ దేహమే. అదే అధ్యాస - లేదా భ్రమ - భ్రాంతి.

ఈ భ్రమ లేదా భ్రాంతి - లేదా అధ్యాస తొలగాలి.

(3) 'నేను' - అని అనగానే - అనుకోగానే మనదృష్టి పథంలో ఉండాల్సింది నిరాకార నిర్గుణ - సర్వవ్యాపక చైతన్యమే. అట్టి దృష్టి నిరంతరము ఉండాలి. అప్పుడే అధ్యాస తొలగినట్లు - ఆత్మానుభూతి పొందినట్లు.

(4) ఈ అధ్యాసను ఎలా తొలగించుకోవాలో - దానికి మనం ఎలాంటి సాధనలు చేయాలో - మన మనోబుద్ధులను ఎలా సరిచేసుకోవాలో - ఈ శ్లోకం నుండి ప్రారంభించి రాబోయే 16 శ్లోకాల్లోనూ వివరించబోతున్నారు. అధ్యాసను తొలగించు కోవాలంటే గొప్పసాధన ఏదో ఈ శ్లోకంలో ప్రారంభంలోనే తెలియజేస్తున్నారు. -

**శ్లో|| స్వాత్మన్యేవ సదా స్థిత్వా మనోనశ్యతి యోగినః|**
**వాసనానాం క్షయశ్చాతః స్వాధ్యాసాపనయం కురు|| 277**

**ప్రతి:-**

యోగినః మనః=యోగి యొక్క మనస్సు; స్వాత్మన్యేవ=ఆత్మయందే - (తన స్వరూపము నందే); సదాస్థిత్వా=నిరంతరము నిలిచి ఉండటం

వల్ల; నశ్యతి=నశిస్తున్నది; అతః=అందువల్ల; వాసనానాం క్షయశ్చ= వాసనలన్నీ క్షయమైపోతాయి; స్వ అధ్యాస అపనయం కురు=ఈ విధంగా నీ అధ్యాసను పూర్తిగ అంతం చేసుకో.

**వ్యాఖ్య:- (1)** "ఆత్మలో సదా నిష్ఠ కలిగిఉండు". అంటే - ఏకధారగా ఆత్మను గుర్తిస్తూ ఉండాలి - ధ్యానిస్తూ ఉండాలి. ఈ ఆత్మధ్యానం వల్లనే యోగులు మనస్సును నశింపజేసుకుంటున్నారు. మనస్సు నశిస్తే సమస్త వాసనలు నశించినట్లే. ఈ ప్రకారంగా అధ్యాసను అంతం చేసుకో అని సలహా.

(2) నేను శరీరాన్ని - నేను మనస్సును - నేను బుద్ధిని అనే తాదాత్మ్య భావనను విడిచి అనంతము - దివ్యము అయిన ఆత్మనే నేను అని సదా భావన చేస్తూ ఉండాలి. ఈ భావన చేస్తూనే యోగులు మనోనాశనాన్ని సాధిస్తున్నారు. అయితే మనస్సు ఎప్పుడు అంతం అవుతుంది? అన్ని రకాల వాసనలు అంతమైనప్పుడే. అంటే అన్నిరకాల ఆలోచనలు, సంకల్పాలు అంతం అయితేనే.

- ఆలోచనలు ఎప్పుడు ఆగుతాయి?

(3) ఈ ప్రపంచం మీద, ఈ దేహం మీద, భార్యాబిడ్డల మీద, ఆస్తిపాస్తుల మీద మమకారం - వ్యామోహం ఉన్నంతకాలం, ఈ జగత్తు నిత్యమని భావన ఉన్నంతకాలం ఆలోచనలు, సంకల్పాలు వస్తూనే ఉంటాయి. అలా వస్తున్నంతకాలం మనస్సు ఏకధారగా ఆత్మమీద నిలవదు. ఆత్మనిష్ఠ కుదరాలంటే ఆలోచనలు అంతం కావాలి. మనస్సులోని కోరికల వల్ల అలజడులు - ఆ అలజడుల వల్ల ఆత్మనిష్ఠ కుదరదు. అలజడి తగ్గాలంటే "ప్రపంచం మిథ్య" - ఇక్కడి సుఖం నిజం కాదు" అని విశ్వసించాలి.

లోపలి నుండి వచ్చే కోరికల వల్ల మనస్సు అలజడి చెందుతూ ఉంటుంది. అలాంటి అలజడి వల్ల ప్రశాంతత ఉండదు. నిష్ఠ కుదరదు. కనుక అలజడి తగ్గాలి. దేహ సంబంధమైన కోరికలు అణగాలి. ఈ ప్రపంచం మిధ్య అని - ఇక్కడ లభించే సుఖం శాశ్వత సుఖం కాదని తెలియాలి; నిత్యసుఖం ఆత్మవల్లనే లభిస్తుందని దృఢంగా విశ్వాసం కలగాలి. అప్పుడు మాత్రమే మనస్సు ఆత్మయందు నిలుస్తుంది. ఇలా ప్రశాంతమైన మనస్సుతో - శ్రద్ధగా, పట్టుదలగా, ఏకాగ్రతతో ధ్యానాభ్యాసం చేస్తుంటే - ఆత్మను గుర్తిస్తూ ఉంటే - ఆత్మగా తనను తాను భావిస్తూ ఉంటే - తపిస్తూ ఉంటే - అదే తపన. అదే తపస్సు. ఈ తపస్సు వల్ల అప్పటిదాకా మిగిలి ఉన్న వాసనాబీజాలన్నీ దగ్ధమైపోతాయి. ఈ తపస్సు వల్ల అగ్ని జనించి ఆ తపోగ్నిలో వాసనలన్నీ భస్మీపటలమై పోతాయి. ఆత్మనిష్ఠ వల్ల అన్ని వాసనలు అంతమైపోతాయి. వాసనాక్షయం జరుగుతుంది. కానీ ఆత్మనిష్ఠలో నిలవకుండా చేసేది కూడా వాసనలే. కనుక వాసనల స్వరూప స్వభావాలను తెలుసుకుంటూ - వాటిని వేరువేరు మార్గాల ద్వారా క్షయం చేసుకుంటూ ఆత్మనిష్ఠలో నిలవాలి.

(4) వాసనలనేవి అనేక పొరలలో ఉంటాయి. పైపైన ఉండేవి దేహసంబంధమైనవి. కొన్ని మనస్సులో నుండి ప్రేరణలను కలిగించేవి. కొన్ని బుద్ధిలో స్థిరనివాసం ఏర్పరచుకొన్నవి. కొన్ని వాసనలు కర్మలు చేసి ఖర్చుచేసుకోవాల్సినవి. కొన్ని వాసనలు రూటు మార్చి పనులు చేసి ఖర్చు చేసుకోవాల్సినవి. (అంటే సత్కార్యాలు - నిష్కామ కర్మలు చేయటం ద్వారా) కొన్ని వాసనలు మనస్సుకు నచ్చచెప్పటం ద్వారా అంటే శాస్త్రశ్రవణం వల్ల జ్ఞానాన్ని పొందటం

ద్వారా ఖర్చుచేసుకోవాల్సినవి. కొన్ని వాసనలు సాధనల ద్వారా - మంత్రజపం, నిరంతరనామ స్మరణం, సాధ్యాయం, శ్రవణ మనన నిధిధ్యాసనల ద్వారా - అంతం చేసుకోవాల్సినవి. ఇక బుద్ధిలో పాతుకపోయినవి తీవ్ర తపస్సు ద్వారా అంతం చేసుకోవాల్సినవి.

(5) తపస్సు అంటే ఆత్మను ఏకధారగా గుర్తిస్తూ ఉండటమే. అయితే ఏకధారగా ఆత్మను గుర్తిస్తూ - నేను ఆత్మను అనే భావనతో - ఉండగలమా? ఉండలేం. ఎందుకంటే మధ్యమధ్యలో ఈ మనస్సు ప్రపంచం అంతా చుట్టి వస్తుంది. ఈ మనస్సే దేవేంద్రుడు. ఇదే తపస్సుకు - నిరంతర ఆత్మభావనకు విఘ్నం కలిగించేది. మనం అనేక కథలలో వింటుంటాం - ఒక మునీశ్వరుడు - మహర్షి తీవ్రతపస్సు చేస్తుంటే తపోగ్ని అన్ని లోకాలను దహించటం - దానితో దేవేంద్రుడు ఏ అప్సరసనో పంపి విఘ్నం కలిగింప ప్రయత్నించటం - అంటే మనస్సు కల్పించే విఘ్నాలు - కామ వికారాలు.అవే తపస్సుకు విఘ్నం కలిగిస్తాయన్నమాట. నిర్విఘ్నంగా తపస్సు సాగితే వాసనలున్నా వాటి నుండి కోరికలు పుట్టవు. కనుక తీవ్ర తపస్సును ప్రారంభించు. మనస్సును దాని కనుకూలంగా చెయ్యి. మనస్సుకు పట్టిన వాసనలన్నీ అంతమైతేనే మనోనాశనం కలుగుతుంది. మనోనాశనం కలిగితేనే మోక్షం - ఆత్మానుభూతి. ఐతే వాసనలను అంతం చేసుకొనటం ఎట్లా? -------

**శ్లో|| తమోద్వాభ్యాం రజః సత్వాత్| సత్వం శుద్ధేన నశ్యతి|**

**తస్మాత్ సత్త్వ మవష్టభ్య| స్వాధ్యాసాపనయం కురు||278**

**ప్రతి:-**

# మావద్ద లభించు గ్రంథములు

1. కర్మసిద్ధాంతం..................................................30/-
2. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'భజగోవిందం'..................100/-
3. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'తత్త్వబోధ' ............ 200/-
4. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'ఆత్మబోధ' ..............200/-
5. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం'... 100/-
6. భగవాన్ శ్రీ రమణమహర్షులవారి 'ఉపదేశసారం' ........150/-
7. సదాశివ బ్రహ్మేంద్ర స్వాములవారి 'ఆత్మవిద్యావిలాసం'.. 100/-
8. శ్రీ నారదభక్తి సూత్రములు .......................... 200/-
9. శంకరాచార్యులవారి 'వివేకచూడామణి' (8 గ్రంథముల సెట్) 1200/-
10. ఈశావాస్యోపనిషత్తు ............................ 100/-
11. కేనోపనిషత్తు ........................................100/-
12. కైవల్యోపనిషత్తు ................................... 150/-
13. కఠోపనిషత్తు ....................................... 350/-
14. ముండకోపనిషత్తు ............................... 200/-
15. మాండూక్యోపనిషత్తు ........................... 200/-
16. ముక్తికోపనిషత్తు ................................. 300/-
17. బ్రహ్మసూత్రములు – 1 .......................... 200/-
18. బ్రహ్మసూత్రములు – 2 .......................... 300/-
19. గీతమాలిక ...........................................150/-
20. శ్రీమద్భగవద్గీత (18 గ్రంథముల సెట్) ............ 2000/-

**మొత్తం 44 గ్రంథములు (postal charges) తో కలిపి – 6,950/-**

మావద్ద లభించే అన్ని పుస్తకముల వివరముల కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయండి :

http://www.srichalapathirao.com/catalog

**PAYTM OR GOOGLEPAY us using : 9538858115**

OR **us Using 9538858115**

**Pay us through Net Banking :**

**http://srichalapathirao.com/PDFs/Bank.pdf**

మీకు మరేదైనా సందేహం ఉంటే care@srichalapathirao.com కు ఈమెయిల్ పంపగలరు లేదా +91 80085 39770 OR +91 95388 58115 నంబర్ కు ఫోన్ చేయగలరు.

అన్ని పుస్తకములను లేదా కొన్ని పుస్తకములను లేదా గురుముఖతా ప్రవచనములను (వీడియో ప్రవచనముల కొరకు) శ్రవణం చేయుటకు DVD, External Hard Disk లేదా Audio CD, Pen Drive కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయండి :

http://www.srichalapathirao.com/catalog